తీర్మానము నెం. 549.

విషయము:- నగరాభివృద్ధి సంస్థ - పనులు - ఇంజనీరు -II - సెక్టరు 9 ముమ్మలవానిపాలెం వద్ద జాలారివారి కోలనీ (ఫిషర్‌మెన్ కోలనీ) మురికివాడల పరిసరప్రాంతముల అభివృద్ధి పథకముల క్రింద అభివృద్ధి పరచుటకు - అంచనా విలువలు - పరిపాలనా సంబంధమైన ఆమోదము గురించి.

— — —

నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్టణమువారు మురికివాడల పరిసర అభివృద్ధి పథకములను విశాఖపట్టణము, విజయనగరము, భీమునిపట్టణము మరియు అనకాపల్లి పట్టణములకు ప్రభుత్వము వారు మంజూరు చేసిన నిధుల నుండి పనులు జరుపుచున్నది. ఈ పథకముల క్రింద పనులు చేయుటకు 1985-86 సంవత్సరములనకు 12.50 లక్షల రూపాయలు కేటాయించబడినది.

ప్రస్తుతము బెస్తవారి కోలనీని, సెక్టరు-9 ముమ్మలవానిపాలెం నందు అభివృద్ధి పరచుటకు నిర్ణయించడమైనది.

బెస్తవారి కోలనీకి కావలసిన స్థలము నగరాభివృద్ధి సంస్థచే కేటాయించబడినది. అక్కడ గృహసముదాయమును నగరపాలక సంస్థవారు నిర్మించి యున్నారు. కాని ఆ కోలనీకి కావలసిన పూర్తి సౌకర్యములు అనగా రోడ్లువేయుట మరియు మురికి కాలువ నిర్మించుట కలుగచేయలేదు. కొన్ని ప్రధాన రహదారులు మాత్రము తారు రోడ్లువేసి అభివృద్ధి పరచినారు మరియు ఎలక్ట్రిఫికేషను, నీటిసరఫరా సౌకర్యములుకూడా చేయబడినవి. కావున యిప్పుడు ఈ కోలనీలో మట్టిరోడ్లు వేయుటకు మరియు మురికికాలువలు కట్టుటకు నిర్ణయించడమైనది. దీనియొక్క ప్రాజెక్టు రిపోర్టు నగరపాలక సంస్థవారి వద్ద లేనందువల్ల అక్కడ నిర్మించిన ఇండ్లసముదాయమును బట్టి జనాభాను పరిగణలోనికి తీసుకొనడమైనది. ఈ కోలనీని రెండు బ్లాకులుగా విభజించడమైనది.

| | | |
|---|---|---|
| 1. | బ్లాకు - 1 | 1380 జనాభా |
| 2. | బ్లాకు - 2 | 710 |

ప్రస్తుతము అమలులో ఉన్న రేటుప్రకారము ఈక్రింది విధముగ ఖర్చు చేయవచ్చు.

| | | | |
|---|---|---|---|
| 1. | బ్లాకు - 1 | 1380 × 250 = | 3,45,000 |
| 2. | బ్లాకు - 2 | 710 × 250 = | 1,77,500 |
| | | మొత్తము | 5,22,500 |

నగరపాలక సంస్థవారి వద్ద నుండి పొందిన సమాచారమునుబట్టి 1,89,450/- రూ.లకు యింతకు పూర్వమే నగరపాలక సంస్థవారు ఈకోలనీ అభివృద్ధికి ఖర్చు చేసియుంటిరి. కావున యిప్పుడు ఖర్చు చేయగలిగిన మిగిలిన ఖర్చు రూ.3,33,050-00 (5,22,500 - 1,89,450-00) దీనిని యిప్పుడు రోడ్లు వేయుటకు, కాంక్రీటు మురికికాలువలు నిర్మించుటకు ఖర్చు పరచవచ్చును.

దీనిప్రకారము ఈ దిగువ పేర్కొన బడిన అంచనావిలువలు మురికివాడల పరిసర ప్రాంతముల అభివృద్ధి పథకముక్రింద తయారు చేయబడినవి.

| | | |
|---|---|---|
| 1. | బ్లాకు 1లో జాలారివారికోలనీ సెక్టరు-9 ముమ్మలవానిపాలెంలో రోడ్లు వేయుట | రూ.58,300/- |
| 2. | బ్లాకు-2లో జాలారివారికోలనీ సెక్టరు-9 ముమ్మలవానిపాలెంలో రోడ్లు వేయుట | రూ.33,000/- |
| 3. | బ్లాకు-1లో జాలారివారి కోలనీ సెక్టరు-9 ముమ్మలవానిపాలెంలో మురికికాలువ నిర్మించుట | రూ.1,21,700/- |
| 4. | బ్లాకు-2 డిటో | రూ.1,00,000/- |

ఈతీర్మానము నగరాభివృద్ధి సంస్థవారి ముందు ఉంచుతూ పైన పేర్కొనబడిన అంచనా

549. ఆమోదించబడవచ్చునని.

పాల్
23/4